WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

21-2-2025





05

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి



03

## ఎమ్మెల్సీ పోలింగ్ సజావుగా నిర్వహించాలి

### జిల్లా రెవెన్యూ అధికారి పద్మశ్రీ

ఈ నెల 27న చేపట్టే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌ను నిబంధనలు పాటిస్తూ సజావుగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఏ. పద్మశ్రీ అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గురువారం సెక్టార్ అధికారులు, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, మైక్రో అబ్జర్వర్లు, ఓపీఓ లకు పోలింగ్ నిర్వహణపై శిక్షణ కల్పించారు.



## ఏసీబీకి చిక్కిన వ్యవసాయ శాఖాధికారి

### ఓ రైతువద్ద రూ,30 వేలు లంచం తీసుకుంటూ చిక్కిన ఏఓ

అశ్వాపురం మండలంలో వ్యవసాయ శాఖాధికారిగా పని చేస్తున్న సాయి శంతన్ కుమార్ ఏసీబీ వలలో చిక్కాడు.మండలానికి చెందిన ఓ రైతు, తను పండించిన పత్తి పంట అమ్ముకునేందుకు కూపన్ కోసం రూ, 30 వేలు డిమాండ్ చేసాడు.

03



మిర్చి రైతుల కష్టాలపై మరోసారి రాజకీయ నాటకం మొదలైంది. ఖమ్మం సహా పరిసర జిల్లాల్లో రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నా, అధికార పార్టీ మౌనం పాటిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. మిర్చి ధర పడిపోవడాన్ని వ్యాపారుల సిండికేట్ కుట్రగా రైతు సంఘాలు మండిపడుతున్నాయి. మిర్చి బోర్డు ఏర్పాటుకు కమ్యూనిస్టులు ఉద్యమాలు చేపడుతుండగా, ప్రతిపక్షాలు రైతుల సమస్యలను రాజకీయ లబ్ధికోసం వాడుకుంటున్నాయి. బిఆర్ఎస్ మాత్రం సావధానంగా వ్యవహరిస్తూ రాజకీయం చేస్తున్నట్లు కనిపిస్తోంది. అటు రైతులకు గిట్టుబాటు ధర లేక, ఇటు అధికార పక్ష స్పందన తక్కువగా ఉండటం తో, మిర్చి మార్కెట్ రాజకీయ చర్చనీయాంశంగా మారింది.

ఖమ్మం - మహా

# మిర్చి రైతుకు ఘాటు వ్యాపారులకు స్వీటు

- అంతా సిండికేట్ రూటు
- పట్టని ప్రభుత్వం.. కష్టాల్లో రైతాంగం
- మైలేజీ వెతుక్కునే పనిలో రాజకీయం

04

### రైతుల ఆక్రోశం

రైతుల నిరసనలపై అధికార పార్టీ బిఆర్ఎస్ సున్నితంగా వ్యవహరిస్తూ, పెద్దగా స్పందించకుండా సావధా నంగా ముందుకు సాగుతోంది.

వ్యాపారుల పట్ల నాటకీయంగా కఠినంగా వ్యవహరిస్తున్నట్లు చూపించుకుంటూనే, మిర్చి ధరల సమస్యను పూర్తిగా పరిష్కరించేందుకు మాత్రం గట్టి చర్యలు తీసుకోవడం లేదు.

ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినా, మార్కెట్‌లో అమలు కాకపోవడం రైతులను మరింత నిరాశకు గురిచేస్తోంది.

02
FOLLOW: @ANNTELUGU
21-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# అడవిలో మంటలు పెట్టొద్దు

## అటవీ భూముల వివాదాలకు శాశ్వత పరిష్కారం

- ట్రెంచ్ తవ్వకం ద్వారా స్పష్టమైన సరిహద్దులు
- ఉపాధి హామీ కింద పి.టి, ఫార్మ్ పాండ్ నిర్మాణం
- వన్యప్రాణుల దాడుల నివారణకు అటవీ శాఖ ప్రత్యేక చర్యలు

**జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్**



**కారేపల్లి, ఫిబ్రవరి-20:మహా:** అడవుల్లో మంటలు చెలరేగితే పర్యావరణానికి, రైతులకు, వన్యప్రాణులకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ తెలిపారు. సింగరేణి మండలం తొసీబుడు గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ గ్రామసభలో ఆయన మాట్లాడుతూ, మంటలను అరికట్టడంలో రైతులు కీలక పాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు. అటవీ మంటలపై సమాచారం అందించేందుకు గ్రామస్థుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటుచేస్తామని తెలిపారు.

### అటవీ భూముల వివాదాలకు శాశ్వత పరిష్కారం - ట్రెంచ్ తవ్వకం ద్వారా స్పష్టమైన సరిహద్దులు

గ్రామస్తులు అటవీ భూముల సరిహద్దు వివాదాలను అధికారుల ముందుకు తీసుకురాగా, జిల్లా అటవీ అధికారి వెంటనే స్పందించి, త్వరలోనే ప్రత్యేకంగా కందకం తవ్వించి, భూములకు స్పష్టమైన సరిహద్దులు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. రైతుల వ్యవసాయ భూములను రక్షించేందుకు ట్రెంచ్‌లు నిర్మించి, అడవిని వ్యవసాయ భూముల నుంచి వేరు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.

### ఉపాధి హామీ కింద పి.టి, ఫార్మ్ పాండ్ నిర్మాణం

రైతుల భూసారం మెరుగుపరిచే విధంగా ఉపాధి హామీ పథకం కింద ప్రొటెక్టివ్ ట్రెంచ్ (పి.టి), ఫార్మ్ పాండ్ నిర్మాణ ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నామని అటవీ అధికారి తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా భూసారం పెరిగి, నీటి నిల్వలకు అవకాశం కలుగుతుందని, దీని ద్వారా వ్యవసాయ భూములకు రక్షణ లభిస్తుందని వివరించారు.

### వన్యప్రాణుల దాడుల నివారణకు అటవీ శాఖ ప్రత్యేక చర్యలు

అటవీ ప్రాంతాల్లో పండ్ల చెట్లు తగ్గిపోవడంతో కోతులు, ఇతర వన్యప్రాణులు రైతు భూములపైకి దాడి చేస్తున్నాయని గ్రామస్థులు వెల్లడించగా, దీనికి పరిష్కారంగా అడవుల్లో మరింత పండ్ల చెట్లను నాటనున్నట్లు జిల్లా అటవీ అధికారి తెలిపారు. అలాగే, మంకీ కోర్ట్ ప్లాంటేషన్ పథకాన్ని వేగంగా అమలు చేయనున్నట్లు ప్రకటించారు.

### అటవీ సమస్యలపై సమగ్ర చర్చ - తొసీబుడు గ్రామంలో బహిరంగ గ్రామసభ

ఈ సమావేశంలో అటవీ భూముల ఆక్రమణలు, వన్యప్రాణుల బెడద, రైతుల జీవనోపాధి, అడవులను పరిరక్షించే చర్యలు వంటి కీలక అంశాలపై సమగ్ర చర్చ జరిగింది. మొబైల్ హాస్పిటల్ ఏర్పాటు, సౌరశక్తితో నడిచే బోర్‌వెల్స్ అందుబాటులోకి తేవడం, అటవీ మంటల నియంత్రణ కోసం సమాచార నెట్వర్క్ అభివృద్ధి చేయడం వంటి ప్రతిపాదనలు ఈ సమావేశంలో చర్చించబడ్డాయి.



# ప్రజా నాయకుడికి అవమానం

- గుమ్మడి నర్సయ్యను నిర్లక్ష్యం చేసిన అధికారులు
- గంటల పాటు ఎదురు చూశారు
- చివరకు అనుమతి రాక అవమానంతో వెనుదిరిగిన వైనం
- ప్రజా సమస్యలు వినాలన్న నిబద్ధత సీఎం కార్యాలయానికి లేకపోయిందా?
- 'ఇది ప్రజాస్వామ్యానికి మచ్చ' - అవమానంపై గుమ్మడి నర్సయ్య ఆవేదన

**ఖమ్మం, ఫిబ్రవరి-20:మహా:** తెలంగాణ రాజకీయాల్లో అసహనం పెరుగుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసేందుకు గంటల పాటు ఎదురుచూసిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్యకు అనుమతి నిరాకరించబడింది. ప్రజా సమస్యలపై చర్చించేందుకు వచ్చిన ఓ ప్రముఖ ప్రజా నాయకుడిని సీఎం కార్యాలయం నిర్లక్ష్యం చేయడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. గతంలో ఐదు పర్యాయాలు ప్రజల కోసం శాసనసభలో ప్రాతినిధ్యం వహించిన నర్సయ్య ఈ స్థాయిలో అవమానం ఎదుర్కోవడం ప్రస్తుత ప్రభుత్వ తీరుపై అనేక సందేహాలను రేకెత్తిస్తోంది. తెలంగాణ రాజకీయ చరిత్రలో సామాన్య రైతు నుంచి ప్రాజెక్ట్ కార్మికుల వరకు వారి హక్కుల కోసం పోరాడిన నాయకుడిగా పేరుగాంచిన గుమ్మడి నర్సయ్యకు అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం శోచనీయమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### అనుమతి రాక అవమానంతో వెనుదిరిగిన వైనం

సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ప్రజా సమస్యలను వినిపించాలన్న ఆశయంతో సీపీఐ(ఎంఎల్) పార్టీ సీనియర్ నేత గుమ్మడి నర్సయ్య గంటల పాటు తెలంగాణ రాష్ట్ర సచివాలయం ఎదుట వేచిచూశారు. కానీ, అధికారులు ఆయనను లోపలికి అనుమతించలేదు. ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో ప్రత్యక్షంగా ప్రజా సమస్యలను చెప్పేందుకు వచ్చిన నేతను నిర్లక్ష్యం చేయడమేంటని రాజకీయ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. అధికారుల వైఖరిపై తీవ్ర అసంతృప్తితో నర్సయ్య మాట్లాడుతూ, "ఇది వ్యక్తిగత అవమానం కాదుగాని, ప్రజా సమస్యలు వినిపించేందుకు వచ్చిన ప్రతినిధిని పట్టించుకోని తీరును చూస్తే ప్రజాస్వామ్య వ్యవస్థకు మచ్చగా అనిపిస్తోంది," అని ఆవేదన వ్యక్తం చేశారు.

### ప్రజా సమస్యలు వినాలన్న నిబద్ధత సీఎం కార్యాలయానికి లేకపోయిందా?

తెలంగాణ రాష్ట్రంలో అనేక సమస్యలతో రైతులు, కూలీలు, కార్మికులు సతమతమవుతున్నారు. వారి కోసం పోరాడే ఓ ప్రజా నాయకుడిని ముఖ్యమంత్రి కార్యాలయం పట్టించుకోక పోవడం ప్రభుత్వ అనాగరిక ధోరణికి నిదర్శనమని విమర్శలు వస్తున్నాయి. నర్సయ్యను లోపలికి అనుమతించకుండా అధికారులు మౌనం పాటించడం, ఆయనను పలుమార్లు ఎదురుచూపులకు గురి చేయడం ప్రజాస్వామ్య విధానంపై ప్రజల్లో అనేక అనుమానాలను రేకెత్తిస్తోంది. అధికారుల తీరును తీవ్రంగా ఖండిస్తున్న సీపీఐ(ఎంఎల్) నేతలు, ఇదే పరిస్థితి కొనసాగితే ప్రభుత్వానికి ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు.

FOLLOW: @ANNTELUGU
21-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# జాబ్‌కార్డు వున్న ప్రతి ఒక్కరికి పనిదినాలు కల్పించాలి

## ఉపాధి హామీ పనిలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం ,ఫిబ్రవరి 20 మహా :** టేకులపల్లి మండలం లో జిల్లా కలెక్టర్ గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా సులానగర్, చింతలంక, కోయగూడెం, చంద్రు తండా, కొత్త తండా గ్రామపంచాయతీలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం క్రింద చేపడుతున్న ఫారం చెరువు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఎన్ని రోజులుగా పనిచేస్తున్నారు, పని ప్రదేశంలో త్రాగునీరు వసతి కల్పిస్తున్నారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కూలీలతో మమేకమై వారితో ముచ్చటిస్తూ పలుగు పారా పట్టి మట్టిని తవ్వికూలీలలో ఉత్సాహన్ని నింపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంత మంది కూలీలు పనిచేస్తున్నారు, పనిచేసే ప్రాంతంలో త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, జాబ్ కార్డు వున్న ప్రతి ఒక్కరికి పనిదినాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కోయగూడెంలో రైతు పకీర్ కు చెందిన పొలంలో ఆగస్టు నెలలో నాటి సాగు చేస్తున్న మునగ సాగును కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మునగ కాయలతో పాటు ఆకు ను కూడా పొడిచేసి అమ్మవచ్చని, రైతులు లాభదాయకమైన మునగ పంట పండించి ఆర్థికా అభివృద్ధి చెందాలని సూచించారు.

### ప్రజలకు ఉపయోగపడే మొక్కలు పెంచాలి

కలెక్టర్ నర్సరీలలో ప్రజలకు ఉపయోగపడే మొక్కలు పెంచాలని, వేసవిలో ఎండ ప్రభావం వల్ల మొక్కలు చనిపోకుండా రోజుకు రెండుసార్లు నీరు పొయ్యాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన మట్టి కట్టల పనిని పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో డీఎల్‌పీఓ రమణ, మిషన్ భగీరథ డీఈ పద్మావతి, విద్యుత్ శాఖ డీఈ రంగస్వామి, ఎంపీడీవో రవీందర్ రావు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కనీస వసతులు లేక ఏకలవ్యలలో అవస్థలు

**కారేపల్లి, మహా:** గిరి పుత్రులను అన్ని రంగాల్లో ఉన్నతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏకలవ్య మోడల్ స్కూల్ లో కనీస వసతులు కరువై విద్యార్థులు అవస్థలు పడుతున్నారని తెలంగాణ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం విమర్శించారు. గురువారం కారేపల్లి మండలం రేలకాయలపల్లి లో ఏర్పాటు చేసిన ఏకలవ్య మోడల్ స్కూల్‌ను గిరిజన సంఘం నాయకులు సందర్శించారు. విద్యార్థుల మెనూ, విద్యార్థులకు ఇచ్చిన క్రీడాసామాగ్రి, దుస్తులు, బెడ్‌లను వారు పరిశీలించారు. తరగతిగదులు, వసతి గృహాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన విద్యాలయంను 15 ఎకరాలలో ఏర్పాటు చేయాల్సి ఉండగా కేవలం 9 ఎకరాలలో నిర్మించారన్నారు. ఏకలవ్య లక్ష్యం ఆటలు, చదువు అని దానికి తగిన ఆట స్థలం లేక ఉద్దేశం నిరుపయోగంగా మారిందన్నారు. మారుమూల ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఏకలవ్యలో వైద్య సేవలు దరిదాపులో అందుబాటులో లేవన్నారు.





ఏకలవ్య స్కూల్ కేంద్రంగా వైద్యుడుని, అంబులెన్స్ వాహనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఏడాదికి రెండు జతలు దుస్తులు ఇవ్వాల్సి ఉండగా ఇప్పటికి ఇవ్వలేదని, ఇచ్చిన షూస్ నాసిరకంగా ఉన్నాయని తమ పరిశీలనలో తేలిందన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకూ నాసిరకం వస్తువులు సరఫరా జరుగుతుందని, ఆహార పదార్థాల సరఫరా లో నాణ్యత లేదన్నారు. విద్యార్థులు ఉండే గదులలో ఫ్యాన్లు, లైట్లు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. ఏకలవ్య స్కూల్ పరిశీలనలో వచ్చిన అంశాలను ప్రిన్సిపాల్ తన్నీరు నాగేశ్వరావు తో గిరిజన సంఘనాయకులు చర్చించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారానికి కఅషి చేయాలని కోరారు. ఏకలవ్య మోడల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు సందర్శించి ఏకలవ్య మోడల్ స్కూల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.లేని పక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్‌నాయక్, నాయకులు ధారావత్ వినోద్‌నాయక్, రణదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ సజావుగా నిర్వహించాలి

## జిల్లా రెవెన్యూ అధికారి పద్మశ్రీ



**ఖమ్మం, ఫిబ్రవరి - 20, మహా:** ఈ నెల 27న చేపట్టే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ను నిబంధనలు పాటిస్తూ సజావుగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఏ. పద్మశ్రీ అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గురువారం సెక్టార్ అధికారులు, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, మైక్రో అబ్జర్వర్లు, ఓపీఓ లకు పోలింగ్ నిర్వహణపై శిక్షణ కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న డి.ఆర్.ఓ. పద్మశ్రీ మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని ఎన్నికలు నిర్వహించుటకు సమాయత్తం కావాలని, ఎన్నికల విధుల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే శిక్షణలో నివృత్తి చేసుకోవాలని, ఎన్నికల నిర్వహణ లో ప్రతి ఒక్కరికి అనుభవం ఉందని, గత అనుభవాలు ఉన్నప్పటికీ హ్యాండ్ బుక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ మరొకసారి నూతనంగా చదవాలని, మనకు మొత్తం తెలుసు అనుకొని నిర్లక్ష్యం వహిస్తే తప్పులు జరుగుతాయని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలోఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో మావోయిస్టుల ఘాతుకం

**చర్ల,ఫిబ్రవరి 20,మహా:** ఛత్తీస్ ఘడ్ బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు ఘాతుకానికి పాల్పడ్డారు.ఇన్ఫార్మర్ల నెపంతో ఉపాధ్యాయుడితోపాటు మరో గ్రామస్తుడిని హతమార్చారు. బార్సూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తోడ్కా గ్రామంలో జరిగిన గ్రామస్తుల హత్యతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.

# ఏసీబీకి చిక్కిన వ్యవసాయ శాఖాధికారి

## ఓ రైతువద్ద రూ,30 వేలు లంచం తీసుకుంటూ చిక్కిన ఏ ఓ



అశ్వాపురం,ఫిబ్రవరి20,మహా జీ అశ్వాపురం మండలంలో వ్యవసాయ శాఖాధికారిగా పనిచేస్తున్న సాయి శంతన్ కుమార్ ఏసీబీ వలలో చిక్కాడు. మండలానికి చెందిన ఓ రైతు, తను పండించిన పత్తి పంట అమ్ముకునేందుకు కూపన్ కోసం రూ, 30 వేలు డిమాండ్ చేసాడు.దీంతో రైతు ఏసీబీని ఆశ్రయించారు. రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు లంచం తీసుకు%శీ% టున్న వ్యవసాయ శాఖ అధికారిని ఏసీబీ డిఎస్పీ వై రమేష్ ఆధ్వర్యంలో సిబ్బంది రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

# విద్యార్థులకు కంటి పరీక్షలు

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 20 మహా:** మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లోని ఆర్బీఎస్కే ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్బీఎసికే డాక్టర్ రెహానా సుల్తానా మాట్లాడారు.. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఈ నెల 19 నుంచి 22 వరకు కంటి పరీక్షల కార్యక్రమం ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దృష్టి లోపం ఉన్న పిల్లలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన కళ్ల అద్దాలు, మందులను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కావునా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఈ కార్యక్రమం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్.పుల్లారావు, డాక్టర్ అమూల్య. ఏఎన్యాం లు సుజాత, సరిత, ఫార్మసిస్ట్ రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





# పోక్సో కేసులో నిందితులకు జీవిత ఖైదు

## బాలికపై అమానుష దాడికి కఠిన శిక్ష

**ఖమ్మం క్రైం, ఫిబ్రవరి 20:** ఖమ్మం నగరంలో అమానుష ఘటనకు సంబంధించి న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. పన్నెండు ఏళ్ల బాలికను మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేసి, లైంగికదాడికి పాల్పడిన ఇద్దరు నిందితులకు జీవితఖైదుతో పాటు ఒక్కొక్కరికి రెండు లక్షల పదివేల రూపాయలు జరిమానా విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా జడ్జి గౌరవ కె. ఉమాదేవి తీర్పు ప్రకటించారు. ఈ తీర్పు లైంగిక నేరస్తులకు గట్టి హెచ్చరికగా మారుతుందని, ఇలాంటి దారుణ ఘటనలకు భవిష్యత్తులో అడ్డుకట్ట వేయగలదని న్యాయ నిపుణులు అభిప్రాయపడ్డారు. ఘటన 2021 ఫిబ్రవరి 7న ఖమ్మం నగరంలోని ఓ కాలనీలో చోటుచేసుకుంది. ఇంటి ముందు ఆడుకుంటున్న బాలిక వద్దకు వచ్చిన ఇద్దరు వ్యక్తులు మాయమాటలు చెప్పి, మోటార్‌సైకిల్‌పై బలవంతంగా ఎత్తుకెళ్లారు. అనంతరం నగర శివారులోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి, అఘాయిత్యానికి ఒడిగట్టారు. బాలికను తీవ్రంగా గాయపరిచిన అనంతరం అక్కడే వదిలేసి పరారయ్యారు. కూతురు కనిపించకపోవడంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అన్వేషణలో భాగంగా ఆ బాలిక తీవ్ర దుస్థితిలో కనిపించగా, తల్లిదండ్రులు ఖమ్మం ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణం కొరకు స్థలాన్ని కేటాయించండి



**బోనకల్, ఫిబ్రవరి 20,మహా:** గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయాన్ని నిర్మించడం కొరకు ప్రభుత్వం స్థలాన్ని కేటాయించాలని మండల తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ కి గుగులోతు పంతు నాయక్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బోనకల్ మండల మాజీ జడ్పీటీసీ బానోత్ కొండ మాజీ ఎంపీపీ గుగులోతు రమేష్ మాజీ, బీపీ నాయక్,ఎస్ఎంసి చైర్మన్ గుగులోతు నాగేశ్వరావు వార్డ్ నెంబర్ బాదావత్ హుస్సేన్ గుగులోతు నరేష్ గుగులోతు శ్రీను బానోతు మురళి బాదావత్ గంగు భూక్య సైదులు జరుపల శివకృష్ణ ధరావత్ వెంకటేశ్వర్లు గుగులోతు స్వామి తేజావత్ సక్రు భూక్య రమేష్ గుగులోత్ గోపి భూక్య తదితరులు పాల్గొన్నారు.

## అంతా సిండికేట్ రూటు

## పట్టని ప్రభుత్వం..

## కష్టాల్లో రైతాంగం

## మైలేజీ వెతుక్కునే

## పనిలో రాజకీయం



# మిర్చి రైతుకు ఘాటు వ్యాపారులకు స్వీటు

మిర్చి రైతుల కష్టాలపై మరోసారి రాజకీయ నాటకం మొదలైంది. ఖమ్మం సహా పరిసర జిల్లాల్లో రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నా, అధికార పార్టీ మౌనం పాటిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. మిర్చి ధర పడిపోవడాన్ని వ్యాపారుల సిండికేట్ కుట్రగా రైతు సంఘాలు మండిపడుతున్నాయి. మిర్చి బోర్డు ఏర్పాటుకు కమ్యూనిస్టులు ఉద్యమాలు చేపడుతుండగా, ప్రతిపక్షాలు రైతుల సమస్యలను రాజకీయ లబ్ధికోసం వాడుకుంటున్నాయి. బిఆర్ఎస్ మాత్రం సావధానంగా వ్యవహరిస్తూ రాజకీయం చేస్తున్నట్లు కనిపిస్తోంది. అటు రైతులకు గిట్టుబాటు ధర లేక, ఇటు అధికార పక్ష స్పందన తక్కువగా ఉండటంతో, మిర్చి మార్కెట్ రాజకీయ చర్చనీయాంశంగా మారింది.

ఖమ్మం – మహా

## మిర్చిధరపై రాజకీయం

ఖమ్మం జిల్లాలోని మిర్చి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్‌లో మిర్చి ధర పడిపోవడంతో రైతులకు తీవ్రంగా నష్టమవుతోంది. గతంలో మిర్చి ధరల స్థిరీకరణ కోసం ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకున్నాయనే ప్రశ్న మరోసారి తెరపైకి వచ్చింది. ప్రతి సీజన్‌లో మిర్చి రైతుల సమస్యలపై హామీలు ఇచ్చే రాజకీయ నేతలు, ఇప్పుడు మౌనంగా ఉండటాన్ని రైతులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

## మిర్చి బోర్డు ఏర్పాటుకు ఉద్యమాలు

రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. మిర్చి ధరలతో ఆటలాడే వ్యాపారులపై ప్రభుత్వం చెక్ పెట్టాలంటే, ఒక బలమైన బోర్డు అవసరమని కమ్యూనిస్టులు చెబుతున్నారు. గతంలో వ్యవసాయ మార్కెట్ల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా పోరాడిన కమ్యూనిస్టులు, ఇప్పుడు మిర్చి రైతుల పక్షాన ఉద్యమబాట పట్టారు. రైతులకు మద్దతుగా ధర్నాలు, రాస్తారోకోలు చేస్తూ, ప్రభుత్వాన్ని నిరంతరం ప్రశ్నిస్తున్నారు.

## ■ ఖమ్మం మిర్చి మార్కెట్ పై ఐదు జిల్లాల రైతుల ఆశలు

ఖమ్మం మార్కెట్ ప్రాంతీయంగా మిర్చి వ్యాపారానికి ప్రధాన కేంద్రమైనందున, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పరిసర జిల్లాల నుండి వేలాది టన్నుల మిర్చి రవాణా అవుతోంది. ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ జిల్లాల నుండి రైతులు తమ పంటను ఇక్కడికి తెస్తున్నారు. కానీ, అధిక సరఫరాతో పాటు వ్యాపారుల కుంభకోణాలు కారణంగా ధరలు మరింత తగ్గిపోతున్నాయి.

## ■ వ్యాపారుల సిండికేట్ కుట్ర - ప్రభుత్వం మౌనం

మిర్చి రైతులకు నష్టాలు కలిగించేందుకు కొందరు వ్యాపారులు కలిసి దోపిడీ విధానం అమలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ధరను కృత్రిమంగా తగ్గించేందుకు సిండికేట్ ఏర్పడి మార్కెట్‌లో అసలైన ధర స్థిరపడకుండా చేస్తున్నారని రైతు సంఘాలు చెబుతున్నాయి. ఈ కుట్రలను నియంత్రించాల్సిన మార్కెట్ కమిటీలు, అధికారులు, ప్రభుత్వం పూర్తిగా మౌనం పాటించడం గమనార్హం.

## అధికార పక్ష అచితూచి వ్యవహారం

రైతుల నిరసనలపై అధికార పార్టీ బిఆర్ఎస్ సున్నితంగా వ్యవహరిస్తూ, పెద్దగా స్పందించకుండా సావధానంగా ముందుకు సాగుతోంది. వ్యాపారుల పట్ల నాటకీయంగా కఠినంగా వ్యవహరిస్తున్నట్లు చూపించుకుంటూనే, మిర్చి ధరల సమస్యను పూర్తిగా పరిష్కరించేందుకు మాత్రం గట్టి చర్యలు తీసుకోవడం లేదు. ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినా, మార్కెట్‌లో అమలు కాకపోవడం రైతులను మరింత నిరాశకు గురిచేస్తోంది. మిర్చి రైతుల సమస్యలు పదేపదే చర్చనీయాంశంగా మారుతున్నా, దీని పరిష్కారం మాత్రం కనిపించడం లేదు. ధరల కుంభకోణాలను అరికట్టాలంటే, ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. వ్యాపారుల సిండికేట్‌ను చెదరగొట్టే విధంగా మిర్చి బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వం ముందుకు రావాలి. లేకుంటే, మిర్చి రైతుల ఆవేదన రాజకీయ పార్టీల అస్త్రంగా మారిపోతూనే ఉంటుంది.



# రైతులకు బాసటగా...

- 20వ విడత పీఎం కిసాన్ నిధులు
- ఫిబ్రవరి 24న ఖాతాల్లో జమ
- ఉమ్మడి జిల్లాలో 5.50 లక్షల మందికి లబ్ధి

**ఖమ్మం, ఫిబ్రవరి 20, మహా:** రైతుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా మరోసారి లబ్ధిదారులకు నిధులు చేరనున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరం మూడో విడత నగదు విడుదలను ఫిబ్రవరి 24న కేంద్ర ప్రభుత్వం చేపట్టనుంది. రైతులకు ప్రత్యక్ష మద్దతుగా రూ.2వేల చొప్పున నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

### దేశవ్యాప్తంగా 20వ విడత నగదు విడుదల

రైతుల ఆర్థిక భద్రతను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం 2019లో పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని ప్రారంభించింది. ఏడాదికి మూడు విడతలుగా రూ.6,000 మద్దతు అందిస్తున్న ఈ పథకం కింద ఇప్పటికే 19 విడతలుగా నిధులు జమయ్యాయి. తాజా విడతగా 20వ విడత నగదును ఫిబ్రవరి 24న దేశవ్యాప్తంగా రైతుల ఖాతాల్లోకి జమ చేయనున్నారు. ఈ పథకం అమలుతో దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు ఆర్థిక భరోసా లభిస్తోంది.

### ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 5.50 లక్షల మంది రైతులకు లబ్ధి

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో దాదాపు 5.50 లక్షల మంది రైతులు పీఎం కిసాన్ పథకానికి అర్హులుగా గుర్తించబడినట్లు అధికారులు వెల్లడించారు. ఫిబ్రవరి 24న ఈ రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.2వేల చొప్పున నిధులు జమ కానున్నాయి. జిల్లాలో మొత్తం రూ.120.51 కోట్లు రైతులకు చేరనున్నాయి. వ్యవసాయ ఆధారిత జీవన విధానాన్ని కొనసాగిస్తున్న రైతులకు ఇది ఎంతో ఉపశమనాన్ని కలిగించనుంది.

### రైతులకు ప్రత్యక్ష మద్దతుతో కేంద్ర ప్రభుత్వ ముందడుగు

వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రత్యక్ష మద్దతుగా నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమ చేయడం ఈ పథకంలో ముఖ్యమైన విశేషం. ఈ విధానం వల్ల మూడవ వ్యక్తుల జోక్యం లేకుండా రైతులకు నిధులు పూర్తిస్థాయిలో చేరుతున్నాయి. సీజనల్ ఖర్చులకు ఈ నిధులు ఉపయోగపడటంతో రైతులు అప్పుల భారాన్ని తగ్గించుకోగలుగుతున్నారు.

### నిధుల విడుదల ప్రక్రియ వేగవంతం

ప్రభుత్వం ప్రకటించిన తేదీ ప్రకారం ఫిబ్రవరి 24న రైతుల ఖాతాల్లోకి నిధులు జమ కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ పద్ధతిలో నిధులను పంపిణీ చేస్తోంది. రైతుల ఖాతాలకు నేరుగా జమ కావడం వల్ల పారదర్శకత, సమర్థత పెరిగిందని అధికారులు పేర్కొంటున్నారు.

**రైతుల ఉజ్వల భవిష్యత్తుకు**

### పీఎం కిసాన్ పథకం దోహదం

వ్యవసాయ రంగాన్ని పురోగతిలో నిలపేందుకు పీఎం కిసాన్ పథకం కీలక పాత్ర పోషిస్తోందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. భవిష్యత్తులో మరిన్ని రైతు సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం తీసుకు రావాలని రైతులు ఆశిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా రైతుల అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందనే సంకేతాలు పంపిస్తోంది.రైతులకు నిత్యం అండగా నిలుస్తున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం మరింతమంది లబ్ధిదారులకు చేరేలా అధికారులు చర్యలు తీసుకో వాలని రైతులు కోరుతున్నారు. ఈ పథకం ద్వారా రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుందని విశ్లేషకులు చెబుతు న్నారు. ఫిబ్రవరి 24న జమ కానున్న 20వ విడత నిధులు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లక్షల మంది రైతుల జీవితాల్లో వెలుగులు నింపను న్నాయి.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం , ఫిబ్రవరి 20 మహా :** మార్చి 5 నుండి ప్రారంభ మయ్యే ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తో కలిసి సమావేశం నిర్వహించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇంటర్ విద్య, పాఠశాల విద్య, రెవెన్యూ, పోలీసు, ప్రజా రవాణా, వైద్య ఆరోగ్యం, విద్యుత్, పోస్టల్ తదితర శాఖల అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా పబ్లిక్ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలలోకి ఎవరు సెల్ఫోన్ తీసుకొని వెళ్లడానికి అనుమతి లేదని గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా అవసరమైన రూట్ లలో బస్సు సర్వీసులు నడిచేలా చేపట్టాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో ఒక ఏఎన్ఎంను కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు తదితర మౌలిక వసతులు ఉండేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షలను సజావుగా నిర్వహించడానికి ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్లను చేర్చడం ద్వారా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో ముందుగానే సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రాల ఏరియాలలో జిరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన నిఘా ఉండాలని, ఇందుకుగాను కస్టోడియన్ మరియు డిపార్ట్మెంటల్ అధికారులను నియమించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, ఏ ఆర్ డి ఎస్ పి సత్యనారాయణ, టేకులపల్లి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ సులోచన రాణి కొత్తగూడెం ఇల్లందు పాల్వంచ మున్సిపల్ కమిషనర్లు శేషంజన్ స్వామి, శ్రీకాంత్,సుజాత పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు మహా కుంభమేళాలో..



**ఖమ్మం, ఫిబ్రవరి 20, మహా:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు మహా కుంభ మేళ సందర్భంగా ప్రయాగరాజ్ వద్ద త్రివేణి సంగమంలో పుణ్యస్నానమా చరించారు.మహా కుంభమేళ 144 సంవత్సరాల కొకసారి జరుగుతుందన్న విషయం తెలిసిందే.ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగరాజ్ (అలహాబాద్) వద్ద గంగా,యమున, సరస్వతి (అంతర్వాహిని)నదులు కలవడాన్ని త్రివేణి సంగమం అంటారు.మహా కుంభమేళ సందర్భంగా ఈ సంగమంలో స్నానం చేయడం పరమ పవిత్రమైనదని,పూర్వజన్మ సుకృతమని భావిస్తారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు గురువారం భక్తి ప్రపత్తులతో పుణ్య స్నానమాచరించి గంగమ్మ తల్లికి పసుపు, కుంకుమ సమర్పించారు.

# ఆసాంక్రమిక వ్యాధులపై సర్వే



**ముదిగొండ ఫిబ్రవరి 20 మహా :** ఆసా%శీ%క్రమిక వ్యాధుల నియంత్రణ(ఎన్సీడీ)పై జిల్లా,వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆదేశానుసారం ఈనెల 20 నుండి,మార్చి 31 వరకు కమ్యూనికేట్ వ్యాధులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు పిహెచ్సి వైద్యాధికారి అంకం అరుణాదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పిహెచ్సి,ఐదు ఆరోగ్య ఉపకేంద్రాల పరిధిలో ఆసా%శీ%క్రమిక వ్యాధులు గుర్తింపు ప్రక్రియ చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఏఎన్ఎం,ఆశ వర్కర్లు ఇంటింటి సర్వే చేసి,30 సంవత్సరాల పైబడిన వారికి రక్తపోటు, మధుమేహం గుర్తించి,సంబంధిత రకాల వైద్య పరీక్షలు చేసి నిర్ధారించి,ఆసా%శీ%క్రమిక వ్యాధులపై అవసరమైతే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి నివారణకు కృషి చేస్తామని వైద్యాధికారి అంకం అరుణాదేవి చెప్పారు.

## చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి చేరుకోవాలి



**చర్ల, ఫిబ్రవరి 20 ,మహా :** క్రమ శిక్షణతో చదివి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని గ్రామీణ వైద్యురాలు డాక్టర్ కాండ్రకోట సుధారాణి అన్నారు. ఆమె మాతృమూర్తి కాండ్రకోట వెంకట శేషమాంబ వర్ధంతి సందర్భంగా జ్ఞాపకార్థం గురువారం వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయంకు ఇనుప గేటును వితరణగా అందచేసారు. అనంతరం రాత్రి నిలయ విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేసి స్వీట్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సుధారాణి విద్యార్థులను ఉద్దేసించి మాట్లాడారు. ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. క్రమ శిక్షణతో కూడిన విద్య ఎంతో ఉపయోగకరమని, వనవాసీ విద్యార్థులు క్రమ శిక్షణకు మారుపేరని అన్నారు. ఈ పేరును నిలబెట్టేలా పట్టుదలతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాదించాలని కోరారు. తద్వారా నిలయంతో పాటు తల్లిదండ్రులకు పేరుప్రతిష్టలు తీసుకురావాలని విజ్ఞప్తి చేసారు. పరీక్షల సమయం దగ్గర పడినందున చదువుపై దృష్టిసారించాలన్నారు. కార్యక్రమంలో వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు, నిలయ కమిటీ ఉపాధ్యక్షుడు జవ్వాది మురళీకృష్ణ, సహ కార్యదర్శి గోగికార్ రాంలక్ష్మణ్, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, జగదీష్, రాజేష్ కుమార్ పాల్గొన్నారు.

## హాస్టల్ స్థలంలో కట్టడాలు చేసిన వారిపై పిర్యాదు



**కారేపల్లి, మహా:** కారేపల్లిలో బీసీ హాస్టల్ భవ నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన స్థలంలో కట్టడాలు చేసిన వారిపై బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఈదయ్య తహసీల్దార్, కారేపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు. బీసీ బాలుర హాస్టల్ 2023 జూల్కె మాసంలో జిల్లా కలెక్టర్ కారేపల్లిలోని ప్రభుత్వం భూమి సర్వే నెం. 38లో 17గుంటల ను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. హాస్టల్ నిర్మాణానికి రూ.3కోట్లు నిధులు సైతం మంజూరైనాయి. ఈక్రమంలో ఇటీవల ఒక సామాజిక వర్గం వారు గద్దెలు నిర్మించారు. దీనిపై గ్రామస్తులు పిర్యాదు చేయటంతో హాస్టల్ స్థలాన్ని బీసీ సంక్షేమ శాఖ అధికారి ఈదయ్య సందర్శించారు. బీసీ హాస్టల్ భవన నిర్మాణం కు నిధులు మంజూరైనాయని, ప్రభుత్వం నుండి వర్క్ అర్డర్ వచ్చిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభి స్తామన్నారు. దీనికి సంబంధించి పత్రాలను ఆయన విలేకరులకు చూపారు.

## కౌలు రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**చింతకాని, (మహా):** మండల పరిధిలో లచ్చగూడెం గ్రామంలో గిరిజన(రాజా కోయ) నెరుసుల ఎల్లయ్య(55) అనే కౌలు రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న నిరుపేద రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొంతు రాంబాబు మాదినేని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం మండల పరిధిలో లచ్చగూడెం గ్రామంలో కౌలు రైతు కుటుంబాన్ని పరామర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం బాధిత కుటుంబానికి 5 లక్షలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నేరుసుల ఎల్లయ్య భార్య, ఇద్దరు ఆడపిల్లలు తమ కుటుంబాన్ని పోషించుకునేలా ఆర్థిక సహాయాన్ని ఇచ్చి వారి నాదుకోవాలని కోరారు కుటుంబీకులు తెలిపిన వివరాలు ప్రకారం కౌలుకు తీసుకున్న పొలం వరి సాగు చేశాడని దానికి సరిగా నీళ్లు అందకపోవడంతో వరి పొలం అంతా ఎండిపోతుందని పొలం పక్కన ఉన్న వాగ్ ఎప్పుడు కూడా నిండుకుండలా ఉండేదని,ఈ సంవత్సరం అది పూర్తిస్థాయిలో ఎండిపోయిందని వరి పండించడానికి నీళ్లు లేక బావులున్న రైతులు మోటార్లతో పండించుకుంటున్నారు. ఎల్లయ్యకు మాత్రం ఒకపక్క మోటార్ వేసుకునేందుకు డబ్బులు లేక పక్కన ఉన్న వాగుపై ఆధారపడి వరి పంట సాగు చేసాడని తెలిపారు. దీంతో ఈ సంవత్సరం పూర్తి స్థాయిలో నీళ్లు అడుగంటడంతో వరి పొలం పూర్తిగా ఎండిపోయిందని దీంతో మనస్థాపం చెంది అధిక పెట్టుబడును పెట్టి అప్పుల పాలవడంతో ఏం చేయాలో తెలియని స్థితిలో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగినట్లు తెలిపార. కనీసం నివాస గృహం లేని పరిస్థితి. ఉందన్నారు వారిని పరిహారం ఐదు లక్షలు చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు చింతకాని సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి రాము జిల్లా కమిటీ సభ్యులు వత్సవాయి జానకి రాములు నన్నక కృష్ణమూర్తి లచ్చగూడెం శాఖ కార్యదర్శి కోటేశ్వరరావు మేకపోతుల శ్రీనివాస రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# విద్యుత్ వినియోగదారులకు 24/7 సేవలు

## 1912 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయండి

## ఖమ్మం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ సురేందర్

**విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలను అందించేందుకు విద్యుత్ శాఖ ప్రాధాన్యత నిస్తూ కొత్త చర్యలను చేపడుతోంది. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఏర్పడినా వినియోగదారులు తక్షణమే 1912 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని ఖమ్మం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఏ. సురేందర్ సూచించారు. విద్యుత్ సేవలను మరింత సమర్థంగా నిర్వహించేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.**

ఖమ్మం, మహా

### విద్యుత్ సరఫరా పరిష్కారం

ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిల్యూర్లు, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్, లోవోల్టేజ్ సమస్యలు, విద్యుత్ బ్రేక్‌డౌన్‌లు వంటి విద్యుత్ సరఫరా అంతరాయాలను తొందరగా పరిష్కరించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్థంబాలు, తెగిపోయిన విద్యుత్ వైర్లు వంటి సమస్యల గురించి 1912 నంబర్‌కు తెలియజేయడం ద్వారా వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని వివరించారు.

### విద్యుత్ బిల్లింగ్ పరిష్కారం

విద్యుత్ వినియోగదారులు తమ బిల్లులలో తలెత్తిన ఏవైనా సమస్యలు, పేరు మార్పు, బిల్లులలో తేడాలు, అక్రమ ఛార్జీలు, అధిక లేదా తక్కువ బిల్లింగ్ వంటి సమస్యల పరిష్కారం కోసం కూడా 1912 నంబర్‌ను వినియోగించుకోవచ్చని సూచించారు. అదేవిధంగా మీటర్ల సమస్యలైన ఆగిపోయిన మీటర్లు, పోయిన మీటర్లు, సరిగ్గా పనిచేయని మీటర్ల విషయంలోనూ ఫిర్యాదు చేసేందుకు ఈ టోల్ ఫ్రీ నంబర్‌ను ఉపయోగించాలని సూచించారు.

### విద్యుత్ కనెక్షన్ మరియు ఇతర సేవలు

విద్యుత్ కనెక్షన్ పొందడం, సర్వీస్ రద్దు వంటి సేవల కోసం కూడా వినియోగదారులు 1912 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. వినియోగదారుల ఫిర్యాదులను మరింత వేగంగా పరిష్కరించేందుకు 1912 నంబర్‌కు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు విద్యుత్ శాఖ తెలిపింది. ఈ విభాగాన్ని నిరంతరం ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణలో ఉంచి, వచ్చిన ప్రతి ఫిర్యాదును సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

### వేగవంతమైన పరిష్కారం

1912 నంబర్‌కు వచ్చిన ఫిర్యాదుల పరిష్కారాన్ని వేగవంతం చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. వినియోగదారులు ఫిర్యాదు చేసిన వెంటనే సమస్య తీవ్రతను అంచనా వేసి, అత్యల్ప సమయంలో పరిష్కారాన్ని అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

### ప్రచారంతో అవగాహన

ప్రతి వినియోగదారుడు 1912 టోల్ ఫ్రీ నంబర్‌ను గుర్తుంచుకోవాలని, ఎప్పుడైనా విద్యుత్ సంబంధిత సమస్యలు తలెత్తిన వెంటనే దీనికి కాల్ చేసి సేవలను పొందాలని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు విద్యుత్ శాఖ విస్తృత ప్రచారం నిర్వహిస్తోందని, 1912 నంబర్‌పై ప్రజలకు పూర్తి సమాచారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.

FOLLOW: @ANNTELUGU
21-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# విద్యార్థులు సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలి

విద్యార్థులు సామర్థ్యం నిరూపించుకోవాలి

విద్య ఆడపిల్లలకు అస్తిత్వం అందిస్తుంది

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఖమ్మం, ఫిబ్రవరి-20:మహా:** బాగా చదివి సమాజంలో గొప్ప స్థాయికి ఎదిగి, మరో నలుగురి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ స్థానిక శాంతినగర్ ఏ.ఎస్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు 47 మంది ప్రభుత్వ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పోటీ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు కోసం అవసరమైన శిక్షణ, పుస్తకాలు అందించేందుకు మలబార్ గోల్డ్ చారిటబుల్ సంస్థ వారు నగదు ప్రోత్సాహంగా 3 లక్షల 80 వేల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ తల్లిదండ్రులు చాలా కష్టపడి పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నారని, ఇందులో కొందరు ఆర్థికంగా స్థిరంగా ఉంటారని, కొందరు పేదరికం లో ఉంటారని, వారిని చూసి స్ఫూర్తి పొంది సమాజంలో అగ్రస్థాయికి చేరుకునేందుకు బాగా చదువుకోవాలని అన్నారు. మన పుట్టుక, కులం, మతం, ప్రాంతం, చుట్టూ పరిస్థితులు మన చేతిలో ఉండవని, అందుబాటులో ఉన్న విద్యను మనం వినియోగించుకుంటే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. చదువు వల్ల సమాజంలో మనకు గౌరవం లభిస్తుందని, ముఖ్యంగా ఆడపిల్లలకు విద్య అస్తిత్వం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. పూర్వికులలకు దొరకని అవకాశం మనకు లభించిందని, మనకు అందిన ఈ అవకాశం ఎట్టి పరిస్థితుల్లోనూ చేజార్చుకోవద్దని అన్నారు. మనం ఇతరుల కంటే ఎప్పుడు ఒక అడుగు ముందు ఉండాలని అన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత మరో నలుగురికి సహాయం చేసి వారి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల విద్యకు ఇబ్బందులు కలగకుండా, సమాజంలో గొప్ప స్థాయికి ఎదిగి ఇతరులకు తోడ్పాటు అందించాలనే మంచి సంకల్పంతో మలబార్ గోల్డ్ సంస్థ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే 47 మంది విద్యార్థులకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు అవసరమైన 3 లక్షల 80 వేల రూపాయలను అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోవిందరావు, అధ్యాపకులు పవన్, భరత్ కుమార్, రాణి, శ్రీనివాస్, కిరణ్, మలబార్ సంస్థ జిల్లా హెడ్ విష్ణు, మేనేజర్ రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్యం దిశగా పయనించాలి

**మలబార్ సంస్థ సొంత ప్రాంతమైన కాలికట్ నుంచే తన భార్య కూడా వచ్చిందని , ఇతరులకు సహాయం చేయాలనే ఆలోచనతో అదే విధంగా మనమంతా ఇతరులతో కలిసి ఎదగాలని, ఎవరిని చిన్న చూపు చూడవద్దని కలెక్టర్ పిల్లలకు సూచించారు. మనం ఎదిగే క్రమంలో అనేక మంది నిరుత్సాహపరుస్తారని, దొరికిన దానితో సంతృప్తి చెందమని సలహాలు అందిస్తారని, మనం నిర్దేశించుకున్న లక్ష్యం దిశగా ప్రణాళిక ప్రకారం క్రమపద్ధతిలో పనిచేస్తూ వెళ్లాలని ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని విద్యార్థులతో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట తీసుకున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సహాయం చేసేందుకు ముందుకు వచ్చిన మలబార్ గోల్డ్ సంస్థ ప్రతినిధులకు కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.**

# భార్యపై భర్త దాడి

### భార్య మృతి



**కారేపల్లి, మహా:** వంట విషయమై భార్యభర్తల మధ్య గొడవ జరిగి క్షణికావేశంలో భర్త భార్యపై దాడి చేయటంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం జ్యొత్రాంతండాలో గురువారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. మధ్యప్రదేశ్ రాష్ట్రం ధోదూరి కి చెందిన భార్యభర్తలు పింకీ మరావి(30), కమలేష్ మరావి లు మిర్చి కూలీ పనులకు వలస వచ్చి జ్యొత్రాంతండా సమీపంలో గుడారాలు వేసుకోని ఉంటున్నారు. గురువారం ఉదయం వంట చేసుకునే విషయమై భార్యభర్తల మధ్య గొడవ జరిగింది. క్షణికావేశంలో భర్త కమలేష్ మరావి తన భార్య పింకి మరావి కడుపులో తన్నటంతో గాయమై అక్కడికక్కడే మృతి చెందింది. ఈవిషయమై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎన్.రాజారాం వివరించారు. నిందితుడుని అదుపులో తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

# ప్రమాదవశాత్తు హెూంగార్డు నరేష్ మృతి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 20 మహా:** కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లి.. ప్రమాదవశాత్తు కాలువ పడి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ లో హెూంగార్డు గా పని చేస్తున్న గంటా నరేష్ (37) ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందాడు. రోజు మాదిరిగానే డ్యూటీకి వెళ్లేందుకు గురువారం ఉదయం నందిగామ బ్రాంచి కెనాల్ లో కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లాడు. బైక్, దుస్తులు, చెప్పులు, సెల్ఫోన్ ఇతరత్రా వస్తువులను కాలువ కట్ట పై ఉంచి కాలువ లోకి దిగుతుండుగా... ప్రమాదవశాత్తుఉద్ధృతంగా ఉండటంతో కొట్టుకుంటూ.... హైడల్ పవర్ ప్రాజెక్ట్ వరకు వెళ్లాడు. నీటి లో ఊపిరాడక మృతి చెందాడు. అక్కడ ఉన్న లాకుల వద్ద శవమై కనిపించింది. ఆటు గా వచ్చిన స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వటంతో ఘటనా స్థలం కు చేరుకుని మృతదేహం ను బయటకు తీశారు. నరేష్ మృతదేహం వద్ద భార్య, కుటుంబ సభ్యులు రోధిస్తున్న తీరు అందరిని కంట తడిపెట్టించింది. భార్య నాగశ్రీ ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడుకు భార్య, కుమారుడు, కుమార్తె లు ఉన్నారు. మృతదేహం కు స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో పోస్టుమార్టమ్ ను నిర్వహించారు. మృతదేహం ను కూసుమంచి, ముదిగొండ సీఐ లు సంజీవ్, మురళీ, నేలకొండపల్లి ఎస్సై సంతోష్, ఏ.ఆర్.ఎస్సై లక్ష్మణావు, నవీన్, రవి, కాలు జారి కాలువ లో పడిపోయాడు. కాలువ నీటి ఉద్ధృతంగా ఉండటంతో కొట్టుకుంటూ.... హైడల్ పవర్ ప్రాజెక్ట్ వరకు ఇంటిలిజెన్స్ ఎస్సై గౌతమ్, హెూంగార్డు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బీ. శ్రీనివాస్ తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.